


మంగళవారం | 7 | అక్టోబర్ | 2025 ♦ పేజీలు : 5

# అక్టోబర్ 8 లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు

- ♦ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అక్టోబర్ 8 లోపు స్థానిక సంస్థల ఎంపీటీసీ, జెడ్పిటిసి బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్డర్ ఇచ్చిన 4 రోజుల లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేయాలని, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్, వైట్ పేపర్ మొదలైనవి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల వారు జెడ్పి సీఈఓ వద్ద 5000 రూపాయల డిడి చెల్లించి టెండర్ ఫారం తీసుకోవాలని, ఆసక్తి గలవారు 50 వేల రూపాయల డిడితో కలిపి టెండర్ ఫారం అక్టోబర్ 8 లోపు సమర్పించాలని,అక్టోబర్ 8 సాయంత్రం 4.00గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్ ఓపెన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- 5 పాఠశాలల్లో పిల్లలకు రీడింగ్ సామర్థ్యం పెంచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ట్రయల్ రన్
- ప్రతి ఒక్కరూ పిల్లల చదువులు కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** పిల్లల చదువు స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లల చదువుల కలెక్టరెట్ లోని తన చాంబర్ లో సోమవారం ప్రతి ఒక్కరూ పిల్లల చదువుల కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి తప్పని సరిగా చదివే సామర్థ్యం అందే దిశగా ప్రతి ఒక్కరు పిల్లల చదువుల కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.చింతకాని మండలంలో ఎంపిక చేసిన 5 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద పిల్లలకు రీడింగ్ సామర్థ్యం పెంచేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన

మిగతా 2 లో...



# అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య – వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామతన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే.ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య–వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# తల్లాడ సర్పంచిగా గెలిపిస్తే ప్రజల సేవకుడిగా పని చేస్తా...

- సర్పంచ్ అభ్యర్థి షేక్. మెహరాజ్

**తల్లాడ, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి షేక్ మహారాజ్ రోబో అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తల్లాడ గ్రామపంచాయతీలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు పేర్ల సావడి నిర్మాణం, స్మశాన వాటిక, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో అందరి నాయకులతో కలిసి ఉత్సవాలకు హాజరై నడిపించినట్లు తెలిపారు. క్రైస్తవుల పర్వదినమైన క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవులందరికీ తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు వివరించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి

మిగతా 2 లో...



# కొనిజర్ల జడ్పీటీసీ బరిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సైదులు నాయక్..

**తల్లాడ(వైరా), అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** కొనిజర్ల జడ్పీటీసీ ఎన్నికల బరిలో మండలంలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా కార్యదర్శి, ఉప్పలచెలక మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్ సైదులు నాయక్ ఉండనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆయన పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరికి ప్రధాన అనుచరుడుగా ఉండటంతో పాటు 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన నేతగా ప్రత్యేక గుర్తింపు ఆయన సొంతం. రేణుక చౌదరితోపాటు ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులతో ఆయన తలలో నాలుకల ఉంటాడు. కొనిజర్ల మండల వ్యాప్తంగా సైదులు అంటే తెలియని వారు ఉండరు. అదేవిధంగా లంబాడి సేవా



సమితి జిల్లా అధ్యక్షులుగా తమ సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన నాయకుడు. ఈ సారి స్థానిక సంస్థల

మిగతా 2 లో...

## కొనిజర్ల జడ్పీటీసీ బరిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సైదులు నాయక్..

(మొదటి పేజీ తరువాయి...)

ఎన్నికల్లో జడ్పిటిసి ఎస్టీకి రిజర్వుడు కావడంతో ఆయన బరిలోకి దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన ఆయన గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. పాలనపరంగా ఆయనకు ప్రజల్లో మంచి పట్టు ఉండటంతో పాటు అన్ని విషయాలపై మంచి అవగాహన కలిగిన నాయకుడిగా మృదు స్వభావిగా పేరుపొందారు. కొనిజర్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలకు ఆయన సుపరిచితులు. అదేవిధంగా కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీల నాయకులతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉండటంతో ఆయన బరిలో ఉంటే ప్రత్యార్థులకు దీటుగా సవాలు విసిరే అవకాశం ఉందని మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సైదులు నాయక్ లాంటి నేతకు జడ్పిటిసి టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలుపొంది అవకాశాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ పెద్దలతో టికెట్ తెచ్చుకొని బరిలో ఉంటే గెలుపు నల్లేరు మీద నడకలా ఉంటుందని మండలంలో చర్చ కొనసాగుతుంది. చివరికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జడ్పిటిసి టికెట్ ఎవరికి ఇస్తుందో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే .

## పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

యాప్ ట్రయల్ రన్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి రోజూ ప్రతి ఒక్కర పిల్లల చదువుల కార్యక్రమం క్రింద ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టి పిల్లలు చదివే సామర్థ్యం పెంపుదలకు కృషి చేయాలని, ప్రతిరోజు మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 గంటల వరకు ఒక పీరియడ్ రీడింగ్ సామర్థ్యం కోసం కేటాయించాలని, నేటి ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా రీడింగ్ స్కిల్ అందాలని, పిల్లలు చదవడంతో పాటు చదివింది అర్థం చేసుకునే గ్రహణ శక్తి పెంపొందించేలా మన బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సర్పంచిగా గెలిపిస్తే ప్రజల సేవకుడిగా పని చేస్తా...

(మొదటి పేజీ తరువాయి...)

కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్, పార్లమెంట్ మాజీ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు తోపాటు జిల్లాలో ఉన్న మాజీ, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు అందరితో కలివిడిగా తెలిసిన వ్యక్తిగా ఉన్నానని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వంలో కూడా మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, టిజి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, పిడమర్తి రవి తదితర నాయకుల అందరితో సంబంధాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలిసి ఆ ప్రభుత్వ హయాంలో ఒకే టేబుల్ పై భోజనం చేసినట్లు తెలిపారు. అనేకమంది పేదలకు ఇళ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించటం, సర్టిఫికెట్ల విషయంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు నుండి ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈసారి ఎన్నికల్లో సర్పంచిగా తనను గెలిపించాలని కోరారు. బీసీ జనరల్ కావడంతో బరిలో ఉంటున్నానని తెలిపారు. ప్రధానంగా తల్లాడ పట్టణంలో కోతుల సమస్య కూడా ఉందని వాటిని నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రేసీ కాలేజ్, ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల,బారుగూడెం లోని మహ్మదీయ కళాశాలల నందు స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. స్థానిక సంస్థలకు ఎన్నికల తర్వాత భద్రత, స్ట్రాంగ్ రూమ్ లలో పోలీసు బందోబస్తు,సీసీ కెమెరా ఏర్పాటు,పార్కింగ్ ఏరియా,కిటికీలకు తలుపులకు జాలీల అమరిక, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా లైటింగ్ పటిష్టమైన ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, గ్రేసీ కళాశాల లో కొణిజర్ల, వైరా, చింతకాని మండలాలు, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు సింగరేణి, కామేపల్లి, రఘునాథపాలెం మండలాలు, మహ్మదీయ కళాశాల నందు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్ మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి,తహసీల్దార్లు,ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ఫ్రీజర్ బహుకరణ



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** రూరల్ మండలంలోని ఎం వెంకటాపాలెం,జెడ్ పి హెచ్ ఎస్, పాఠశాల నందు గత ఏడు సంవత్సరాలుగా జీవ శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చంద్ర జగదీష్ సోమవారం నాడు, పాఠశాలకు 25వేల రూపాయల విలువ గల వాటర్ ఫ్రీజర్ ను బహూకరించారు.పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఎం వెంకటాపాలెం, కాక చుట్టుపక్కల 8 గ్రామాల నుండి విద్యార్థులు వస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో అదేవిధంగా సాయంత్రం పూట కూడా తాగునీరుకి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బాలికలు తాగునీరుకి చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి ఇబ్బందులను గ్రహించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తక్షణమే 25 వేలు ఖర్చుపెట్టి 100 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ఫ్రీజర్ ను పాఠశాలకి బహూకరించారు. దానిని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నవీన్ కుమార్,రవీంద్ర,పాండయ్య,సిహెచ్ వెంకటేశ్వర్లు, పీకే విజయ్ కుమార్,జి వాణి, సిహెచ్ కృపాబాయి,బి సునీత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరు కలిసి పెద్ద మనసుతో ఆలోచించి పాఠశాలకి ఇంత మంచి సహాయం చేసిన జగదీశ్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## శ్రీరామ సెల్ పాయింట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం స్థానిక 46 డివిజన్ ట్రంక్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ సెల్ పాయింట్ ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. మాట్లాడుతూ సరికొత్త మోడల్స్ లో సరసమైన ధరల్లో మొబైల్స్ ని వినియోగదారులకు అందించాలని సూచించారు. యజమాని కిషన్ వ్యాపారంలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రజ్జి,నాయకులు దాచేపల్లి మల్లయ్య, ఎండి మస్తాన్, సెల్వం జ్ఞానేశ్వర్,కర్రె వినోద్ పాల్గొన్నారు.

## నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారిణి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.బీసి అభివృద్ధి శాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పని చేసిన ఎం. ఈదయ్య, వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ జి.సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సహాయ బిసి అభివృద్ధి అధికారి ఎం.ఈదయ్య మాట్లాడుతూ బీసీ అభివృద్ధి శాఖలో హాస్టల్ సంక్షేమ అధికారిగా విధులలో చేరి నేడు సహాయ బిసి అభివృద్ధి అధికారిగా 5 సంవత్సరాల నుంచి పని చేస్తూ నేడు పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని అన్నారు.హాస్టల్స్ నిర్వహణ, తనిఖీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో బీసీ అభివృద్ధి అధికారి సూచనలు మేరకు పనిచేయడం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పదవీ విరమణ పొందిన జి. సావిత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా తాను వెటర్నరీ శాఖలో పని చేస్తున్నానని, తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం డిఆర్ఓ పదవీ విరమణ పొందిన



వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి,వెటర్నరీ అధికారులు,సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# ఎంపీటీసీ స్థానాలకు దరఖాస్తులు





**కారేపల్లి, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి:** మండల కేంద్రమైన కారేపల్లి లో వైఎస్ఎన్ గార్డెన్ నందు సోమవారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన సింగరేణి మండల స్థాయి నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు .మండలాధ్యక్షుడు మాట్లాడు తూ మండల పరిధిలో ప్రధానంగా 16 ఎంపీటీసీలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆయా ఎంపీటీసీల స్థానాలకు అనుగుణంగా ఆసక్తికర అభ్యర్థులు జాబితాను రూపొందించారు. 16 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 103 కు పైగా పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా గాదెపాడు ఎంపీటీసీ స్థానానికి 13 మంది భాగ్యనగర్ తండ స్థానానికి.12 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మిగతా ఎంపీటీసీ స్థానాల్లో నలుగురు అభ్యర్థుల నుండి 11 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాము. వారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను సేకరించి సరైన అభ్యర్థిని ఎంపిక చేసి వారికి బీఫామ్ ఈయటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరా లాల్, ఇమ్మడి తిరుపతిరావు, మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్, బానోతు రా మ్మూర్తి నాయక్. అడప పుల్లారావు, చె రుకూరి వెంకటేశ్వర్లు, ఎస్ వీరభద్రం, కిలారి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ జాతర ఆదాయం పెంపు

- ఇంకా మూడు రోజులు కొనసాగనున్న జాతర



**కారేపల్లి, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామములో దసరా పండుగ నుంచి జరుగుతున్న కోట మైసమ్మ జాతర హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు.ప్రతి ఏడాది విజయదశమి(దసరా)ను పురస్కరించుకొని ఇక్కడ ఐదు రోజులపాటు అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమైన కోట మైసమ్మ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించగా పెద్ద వాహన పూజలకు రూ.1,82,800లు, ద్విచక్ర వాహన పూజలకు రూ.1,89,100లు,గోత్ర నామార్చన పూజలకు రూ.42,360లు, కుంకుమార్చన పూజలకు రూ.81,030లు,వేలం పాట హక్కుల ద్వారా కొబ్బరికాయలు పూజ సామాగ్రికి రూ.3,14,000లు, లడ్డు పులిహోరకు రూ.1,51,000,మిఠాయిలకు రూ.2,10,000లు,పుట్నాలకు రూ.72,00లు,ఐస్ క్రీమ్ లకు రూ.36,500లు, కొబ్బరి చిప్పలకు రూ.1,81,000లు,హుండీ ఆదాయం రూ.7,41,764లు,జాతరలు దుకాణాల స్థల ఏర్పాటు కిరాయిలకు రూ.5,40,650లు, విరాళాలు రూ. 3,696లు,చీరల వేలం రూ.80,486లు,వాహన పూజలు చేయు పూజారుల లైసెన్సులకు రూ. 84,000ల ఆదాయం వచ్చింది.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం జాతర ఆదాయం రూ.1,92,437లు పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సా ట్రస్ట్, దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈ.వెంకటేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వేణుగోపాలాచార్యులు తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పరసా సాయి, పగడాల మోహన్ కృష్ణ,పరాకమని సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణవరపు శ్రీనివాస్ కు అదనపు బాధ్యతలు అప్పగించిన ఆర్ కృష్ణయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సత్తుపల్లి కీ చెందిన నారాయణవరపు శ్రీనివాస్ ప్రస్తుతం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు సోమవారం హైదరాబాదులోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, శ్రీనివాస్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఇంచార్జి గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.త్వరితిగతి న భద్రద్రి కొత్తగూడెం జిల్లా కు సంబందించిన అన్ని నియోజకవర్గలలో కమిటీ లను పూర్తి చేయాలని సూచించారు ఇటీవలనే ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట 42% బీసీ ల రిజర్వేషన్ల కోసం శ్రీనివాస్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను అదేవిధంగా ప్రజా సమస్యల మీద నిరంతరం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేస్తున్న ప్రజా పోరాటాలను అభినందిస్తూ శ్రీనివాసును ఆర్ కృష్ణయ్య శాలవా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సోషల్ మీడియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరీదు ప్రసాద్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాజేందర్, అనంతయ్య రేగా రమేష్ ,రాజు కోటి, తో పాటుగా ఖమ్మం జిల్లా నుంచి కర్రీ కమలాకర్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సాయిభార్గవ్ ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల



**తల్లాడ, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించినతల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన వడ్డే రమేష్ బాబు, రజిని దంపతుల కుమారుడు సాయి భార్గవ్ ను తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు సన్మానించారు. సోమవారం ఆ గ్రామంలో ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. వడ్డే భార్గవ్ సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్ననాటి నుండి చదువులో రాణిస్తూ గురుకులాలో విద్యాభ్యాసం చేశారు. గతంలో గ్రూప్ 4 ఉద్యోగం రాసి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరలా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి గ్రూప్-2 రాయడంతో డిప్యూటీ తహశీల్దార్ గా ఉద్యోగం సాధించారు. తమ గ్రామానికి చెందిన యువకుడికి ఉద్యోగం రావడం పట్ల ప్రమీల దంపతులు అభినందనలు తెలిపారు. విదేశాల్లో చదవాలనే తల్లిదండ్రుల కోరిక ఉన్నప్పటికీ ఆ యువకుడు మాత్రం స్వదేశంలోనే ఉద్యోగం సాధించి సేవ చేయాలనే తలంపు ఉండటంతో ఇక్కడే చదివి ఉద్యోగం సాధించినట్లు సాయి భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామస్తులు తాళ్లూరి నాగభూషణం, తాళ్లూరి చిన్నా, ఆదూరి మారతమ్మ, కృష్ణ, గోళ్ల ఐతమ్ రాజు, తేల్లూరి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## గుండు ఉమా,ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టి ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయన అనారోగ్య విషయాలు తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం వారి స్వగ్రాహానికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఆరోగ్య విషయాలు జాగ్రత్తగా అవసరమని పలు సూచనలు,సలహాలు అందజేశారు. అదే విధంగా పట్టణానికి చెందిన గుండు ఉమామహేశ్వరరావు బైపాస్ సర్జరీ చేసుకోగా వారిని కూడా పరామర్శించినారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబ సభ్యులను పరామర్శించిన సండ్ర



**కల్లూరు అక్టోబర్ 06 ప్రజా జ్యోతి :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోగల కప్పల బంధం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వేముల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం వారి స్వగృహమున వెళ్ళి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ సందర్భంగా తనకు శ్రీనివాసరావు తో సానిహిత్యం గురించి గుర్తు చేసుకున్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నందిగాం ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయ బాబు రెడ్డి, సదాశివరెడ్డి, చారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజా జ్యోతి ):** కాబోయే దంపతులు కొండ సాయిరాం,శ్రీ వంశికలను ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొండ అంజిబాబు, సునిత దంపతుల కుమారుడు సాయిరాం కు, కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ మానంది రంగనాథ్,ఆశాదంపతుల కుమార్తె శ్రీ వంశిక తో బెంగళూరులోని ఫంక్షన్ హాల్ లో నిశ్చయ తాంబూల కార్యక్రమం నిర్వహించారు. నాయకన్ గూడెం కి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కందిబండ జయప్రకాశరావు, వాసవి క్లబ్ ప్రముఖులు సీనియర్ తెలుగుదేశం నాయకులు బూర్లే వేలాద్రి నరసింహారావు, బచ్చు సత్యనారాయణ, వరగాని లక్ష్మీనారాయణ, వంకాయల జనార్ధన్, కైలాసపు రామమూర్తి కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిబండ రామారావు, వేదవతి బండారు ఉమామహేశ్వరరావు, సంధ్యారాణి, అనంతోజ్ రాము, సుధారాణి, కొండ సతీష్, సంధ్య, దంపతులు చేపూరి సత్యవాణి సాయి శ్రీరామ్, సమైక్య,లక్ష్మీ దీపక్, లక్ష్మీ ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఏఎంసి చైర్మన్ భాగం



**కల్లూరు అక్టోబర్ 06 ప్రజా జ్యోతి :** కల్లూరు మండలం పంజరం రఘునాథ్ బంజర గ్రామంలో పోతురాజు రాము చిన్నారి అన్నప్రాసన వేడుకకు హాజరై ఆశీర్వదించిన కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం ముఖ్య కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి,ఏనుగు సత్యం బాబు తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు పుల్లాచారి, రాణా, గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం మరొకసారి చాటిన డాక్టర్ కొలిశెట్టి నరేష్



**తల్లాడ, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి ) :** ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన బోజడ్ల పుల్లయ్య వెంట్రావమ్మ కుమారుడు అనుకోని ప్రమాదంలో బ్రెయిన్ స్టాక్ తో సంకల్ప హాస్పిటల్ లో కోమలో ఉన్నాడు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గాయత్రి హెల్పింగ్ హాండ్స్ అధినేత కొలిశెట్టి నరేష్ తన దాతృత్వంలో భాగంగా తన వంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ మీకు తోచిన అంతా సహాయం చేయండి ఆ తల్లి కన్నీరు అర్ధనాథాలు చూసి మీ వంతుగా మీరు కూడా 50₹ 100₹ 200₹ మీకు తోచిన సహాయం చేయండి అంటూ మరి కొంతమంది దాతలు అందరి ముందుకు వస్తే ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము అని సందర్భంగా తెలియజేశారు. సహాయం చేయదలచుకున్న దాతలు ఎవరైనా ఉంటే ఈ నెంబర్కు ఫోన్ పే ఆర్ గూగుల్ పే చేయగలరు.9550301054.

## తాళ్లూరి పల్లవిని అభినందించిన హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రామింగ్ లో అల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న ఖమ్మం జిల్లా, రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన కుమారి తాళ్లూరి పల్లవిని జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అభినందించి ఇదే విషయాన్ని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకు పల్లవి సాధించిన ఘనతను వివరించగా చరవాణి ద్వారా దత్తాత్రేయ పల్లవితో మాట్లాడి అభినందనలు తెలియజేసారు.

# దేశ వ్యవసాయ రంగం పై ట్రంప్ పెత్తనం

- అమెరికాకు మోకరిల్లిన మోడీ.
- వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం.
- రైతన్నల వెన్నుముక విరిచే ప్రయత్నంలో కేంద్ర సర్కార్.
- సోమనాథన్ కమిషన్ ను అమలు చేయాలి.
- రైతాంగ ఉద్యమాలతోనే చట్టాలు నల్ల చట్టాలు వెనక్కి
- వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే రైతు ఉద్యమాలు తప్పవు.
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్...
- ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైన పాలేరు డివిజన్ రైతు సంఘం మహాసభ.





**పాలేరు ఆర్సీ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** మన దేశ వ్యవసాయ రంగంపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పెత్తనం వహిస్తున్నారని, దేశ ఆహార ఉత్పత్తులపై విదేశీ పెత్తనం చెలాయిస్తుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం మౌనంగా ఉండి, రైతన్నకు నష్టపరిచే చట్టాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్రఅధ్యక్షులు పోతినేని సుదర్శన్ విమర్శించారు. మండల కేంద్రం లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ల పాలేరు డివిజన్ తెలంగాణ రైతు సంఘం డివిజన్ మహాసభ మంగళవారం ఉత్సాహంగా పూరిత వాతావరణం లో ప్రారంభమయ్యాయి.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ మనదేశ వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులపై అమెరికా, విదేశీ కంపెనీలు పెత్తనం చేస్తున్నాయని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పనిలో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పండించే వరి, గోధుమ మొక్కజొన్న, పత్తి, మిర్చి, తదితరుల పంటలను ఆహార ఉత్పత్తులపై బౌళ జాతి కంపెనీల కన్ను పడిందని మన వ్యవసాయంగానే నాశనం చేసే పనులు కార్పొరేట్ శక్తులు ఉన్నాయని విమర్శించారు. మన దేశ ప్రజలకు సరిపడే (140కోట్ల ప్రజలకు) ఆహార ఉత్పత్తులను అందించి , ప్రజల ఆహారం తీర్చే రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని నష్టపరిచే పనిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులను(వరి,మొక్కజొన్న, గోధుమలు, రొయ్యలు, మాంసం, పాలు, తదితర ఉత్పత్తులు) దిగుమతి చేసుకునే వస్తువుల పై సుంకలు తగ్గించి, మన దేశం నుండి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై, వస్తువులకు సుంకాలను పెంచి, ఇలానే ఒప్పందలు చేసుకోవాలని అమెరికా మన దేశాన్ని ఒత్తిడి చేస్తుంటే, అమెరికా పెట్టినా షరతులకు ఒప్పుకొని రైతాంగాన్ని నష్టపరిచి, రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న మోడీ కనీసం రైతుల తరుపున మాట్లాడ కుండా ప్రధాని మోడీ మౌనం వహిస్తున్నారని విమర్శించారు.

### దేశంలో రోజుకు 7గురు రైతుల ఆత్మహత్యలు

కేంద్రంలో 2014 లో అధికారం చేపట్టిన మోడీ దేశంలో రైతులు ఆత్మహత్య లేకుండా చేస్తానని, లాభసాటిగా వ్యవసాయాన్ని చేస్తానని చెప్పిన మోడీ, నేడు దేశంలో రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్ కనుసైగల్లో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని దీంతో వ్యవసాయ రంగంలో రైతు చేసే వ్యవసాయంలో పంట దిగుబడులు సరిగ్గా రాక, వ్యవసాయ పెట్టుబడును పెరిగి, పెట్టుబడులు కూడా పూడక అప్పుల పాలై రైతన్నలు దేశంలో ప్రతిరోజు సుమారు 7గురు రైతుల చొప్పున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

### రైతు ఉద్యమాలు తోనే. నల్ల చట్టాలను వెనక్కి

తెలంగాణ రైతు సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుమాదినేని రమేష్, బొంతు రాంబాబు.కార్పొరేట్ శక్తులకు తలవంచి దేశ వ్యవసాయరంగాన్ని నాశనం చేసే నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు దేశ నడి ఒడ్డున రైతు ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటాలు నిర్వహించి విజయం సాధించారని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయ రంగాన్ని దివాళి తీసే పనిలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, రైతుల నుంచి వ్యవసాయాన్ని దూరం చేసే కుట్రలో భాగంగా కార్పొరేట్ శక్తులు పనిచేస్తున్నాయని, ఈ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, ఇలానే కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే రైతు తరుపున రైతు ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వ్యవసాయ పితామహుడు డాక్టర్ సోమనాధన్ కమిషన్ ను అమలు చేయాలని, ప్రస్తుత వాతావరణ మార్పులకు పంటలు దెబ్బతింటున్నాయని, అధిక వర్షాలతో మిర్చి, పత్తి పంటలు దెబ్బ తింటున్నాయని. రైతులకు పెట్టుబడుల పెరిగి,దిగుబడులు సరిగ్గా రాక రైతులను నష్టపోతున్నారని రైతులకు పెట్టుబడి ఎంత అవుతుందో అంతకు రెండింతలు కలిపి రైతులను ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

### తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా బిక్కసాని గంగాధర్ ,గుడవర్తి నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక.

తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శుగా బిక్కసాని గంగాధర్ గుడువర్తి నాగేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మహాసభకు ముందుగా రైతు సంఘం జెండాను యడవల్లి సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. అధ్యక్ష వర్గంగా యడవల్లి రమణారెడ్డి, రచ్చ నరసింహారావు, తోట వెంకటరెడ్డి, తాళ్లూరి నాగేశ్వరరావు జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోటకూరి రాజశేఖర్, బింగి రమేష్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఇంటూరి అశోక్,చేగమ్మ సొసైటీ అధ్యక్షులు బడేటి శ్రీనివాస్ రావు, రైతులు,రైతు నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల పంచాయితీ ఎలక్షన్లకు ఫోటో కెమెరాలు విడియో, తీయుటకు ఉపాధి కల్పించాలని

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వినతిపత్రం



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా పంచాయతీ ఎన్నికలు వస్తున్న సందర్భంగా అన్ని మండలాల్లో వీడియోగ్రఫీ డ్యూటీ చేయవలసి ఉన్నందున అన్ని మండలాల్లో అసోసియేషన్ ద్వారా మాత్రమే కెమెరాలు పెట్టాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే ధర ( 8 గంటల షిఫ్ట్ కు రూ!! 2000 ) నిర్ణయించి ఇప్పించాలని మరియు గత అసెంబ్లీ ఎలక్షన్లో మనకు రావలసిన పాత బకాయిలను కూడా ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అసోసియేషన్, మండలాలో ఇప్పుడు జరగబోతున్న గ్రామ పంచాయితీ మరియు ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి ఎలక్షన్లకు వీడియో తీయుటకు మన రఘునాధపాలెం మండలం లోని పలు గ్రామాలలో వారికి ఉపాధి కల్పించి మండల ఫోటో & విడియోగ్రాఫర్లకు చేయుత కల్పించగలరని అసోసియేషన్ ల ద్వారా వినతిపత్రం ఇవ్వటం జరిగింది. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ , కోశాధికారి తిరుపతిరావు , గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర , ఉపాధ్యక్షులు ఒమేగా శ్రీకాంత్ , ఖమ్మం టౌన్ అధ్యక్షులు మేఘన శ్రీను , టౌన్ మాజీ అధ్యక్షులు రఘు , ముదిగొండ అధ్యక్షులు సామల కోటేశ్వరరావు , రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న , రఘునాథపాలెం అధ్యక్షులు సంగమయ్య , కోశాధికారి రామకృష్ణ మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ రామకృష్ణ, బాలాజీ, కిషోర్, సుధాకర్ పాల్గొన్నారు.





# సామాజిక సేవకు ఆద్యుడు... రియల్ ఎస్టేట్ రంగానికి... రారాజు...



- ఉన్న ఊరుని కన్న తల్లిలా చూసే నైజం
- విలువలుతో కూడిన రియల్ వ్యాపార అధినేత
- ఎంత ఎదిగినా వదలని సామాజిక సేవా గుణం.
- సామాజిక సేవలో డాక్టరేట్

**జయ విలాసిని డెవలపర్స్ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు.**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారులకు వాణిజ్య విలువలతో లాభాలు బాట పట్టించి రియల్ ఎస్టేట్ రంగానికి నూతనంగా వచ్చేవారికి ఒక యూనివర్సిటీ స్థాయిలో పాఠాలను సూత్రాలను విలువలను నేర్పిస్తూ వారికి ఉన్నత స్థాయి భవిష్యత్తును అందిస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల ఒక మారుమూల తీగల బంజర గ్రామంలో కుంచపు వెంకటయ్య రాములమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా జన్మించిన కుంచపు రాంబాబు ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసాలు స్వగ్రామం,సమీప సింగరాయపాలెం గ్రామంలో పూర్తిచేసిన అనంతరం ఖమ్మంలో సంక్షేమ వసతి గృహంలో ఉంటూ డిగ్రీ విద్యను పూర్తి చేశారు. చిన్ననాటి నుండే సమాజాన్ని దగ్గరగా చూడటం అలవర్చుకున్న రాంబాబు గ్రామంలో ఉన్న పేద గిరిజనుల కష్టాలను చూస్తూ పెరిగి వారి సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఆ క్రమంలో సిపిఎం మాస్ లైన్ అనుబంధ సంస్థతో ప్రజా ఉద్యమాల బాటలో కలిసి నడిచి గిరిజన కూలీలను రైతులుగా మార్చడానికి అనేక పోరాటాలతో పాల్గొని చుట్టు ప్రక్కల గ్రామాల్లో దాదాపు రెండు వేల ఎకరాల వరకు పేద కూలీలకు పంచి వారిని గిరిజన రైతులుగా మార్చారు. ఈ పోరాట సమయంలో అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించితే చర్లపల్లిలో జైలు జీవితం కూడా గడిపారు, అయినా చలించకుండా సమీప గ్రామం అయిన గుబ్బగుర్తి సమీపంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా యల్లన్న నగర్,విక్రమ్ నగర్ వంటి గ్రామాల ఏర్పాటుకు ఊతాన్ని అందించారు.స్వగ్రామమైన తీగల బంజరలో పల్లె దవాఖాన వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 15 లక్షల దాకా సొంత నిధులను వెచ్చించి నిర్మించి గ్రామాభివృద్ధిలో నడుము కట్టి ముందుండి నడిచారు ఆ తర్వాత 2016 లో రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టి శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ పేరుతో జిల్లా కేంద్రంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించి ఉన్నత వ్యాపార సూత్ర విలువలతో పాటు డిటిసిపి రెరా అప్రూవల్ వంటి వాటిని పకడ్బందీగా పూర్తిచేసి అనేక వెంచర్లను ఖమ్మం నగరం చుట్టుపక్కల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఏర్పాటుచేసి వాటిని సులభమైన సరసమైన ధరలలో వినియోగదారులకు అందించి భూమిని నమ్ముకొని పెట్టుబడి పెట్టిన వారిని పరోక్షంగా కోటీశ్వరులు చేయడంలో కుంచపు రాంబాబు అనిర్వచనయమైన కృషిని చేశారు. ఇదే క్రమంలో తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను మార్కెటింగ్ డైరెక్టర్లను తమ కుటుంబ సభ్యులు లాగా భావిస్తూ,వ్యాపార సూత్రాలు నేర్పిస్తూనే వారికి నిత్య అన్నదానంగా కార్యాలయంలోనే ఇంటి భోజన తరహాలో ఏర్పాటు చేసారు.సంస్థలో పనిచేసే ఉద్యోగులు వారి యొక్క కుటుంబాలు కూడా సొంత కుటుంబంగా భావించడం రాంబాబు ప్రత్యేకత సంస్థలో పనిచేస్తూ ఉన్నత అభివృద్ధి దిశగా వివిధ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు తన శిష్యులుగా నూతన కార్యాలయాలు ప్రారంభించి,సొంతంగా వెంచర్లు వేసే స్థాయికి ఎదిగారంటే కేవలం అది జయ విలాసిని సంస్థ, రాంబాబు నేర్పిన ఉన్నత విలువలే అని వారు కొనియాడతారు.ఖమ్మం చుట్టుపక్కల పరిధిలోనే కాకుండా సంస్థ యొక్క సేవలను విస్తరించడానికి హైదరాబాద్ ఎల్ బి నగర్ ప్రాంతం మహా నగరంలో మరొక కార్యాలయాన్ని ప్రారంభించి రాష్ట్రస్థాయిలో రియల్ రంగంలో తన మార్కు విలువలను పరిచయం చేసి వినియోగదారులకు సరసమైన ధరలకు ఓపెన్ ప్లాట్లు అందించడమే కాకుండా ఎందరికో ఉపాధిని కల్పించిన వ్యక్తిగా నిలిచారు. ఆ విధంగా ఖమ్మం జిల్లా,రాష్ట్రస్థాయిలో రియల్ రంగంలో వ్యాపారాలు చేస్తూనే చిన్ననాటి నుండి ఎదిగిన తీరును మర్చిపోకుండా పేద మధ్య తరగతి వారికి అండగా సామాజిక సేవలో కూడా అంతే ముందుండేవారు. కరోనా సమయంలో ప్రజలకు అవసరమైన నిత్య వసర సరుకు లను కిట్లుగా అందించి ఆదుకున్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వరదలకు వాటి బాధితులకు తమ సంస్థ నుండి 5 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా అందించి తమ దాతృత్వాన్ని మానవత్వాన్ని చాటుకున్నారు. పండుగలకు పేద ప్రజలకు ఉచితంగా బట్టల పంపిణీ వినాయక,దుర్గామాత ఉత్సవాలకు అన్నదానికి కావలసిన సహాయ సహకారాలను అందించడం తన ఆనవాయితీగా మార్చుకున్నారు.తను చదువుకున్న సింగరాయపాలెం గ్రామంలో అంబేద్కర్ జగ్జీవన్ రావ్ వంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు అందించి ప్రారంభించారు. వ్యాపారం అంటే స్వలాభం మాత్రమే కాదు సామాజిక అభివృద్ధి అని సగర్వంగా చాటి చెప్పే కుంచపు రాంబాబు నేటి తన జన్మదినం సందర్భంగా పేదలకు పండ్లు సమస్త ఉద్యోగుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూనే తమ వినియోగదారులు కూడా ఎల్లప్పుడూ బాగుండాలని నమ్మి సంస్థను అత్యంత ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్నారు. ఇలా వ్యాపారంలోనే కాక సామాజిక సేవలో ముందున్న కుంచపు రాంబాబు కృషిని యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా వారు గుర్తించి డాక్టరేట్ తో సత్కరించారు. తన జన్మదిన సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధి పలకరించగా వ్యాపారం సామాజిక సేవ పని తనకు రెండు కళ్ళు లాంటివి అని పేద ప్రజలకు తనకు తోచినంతలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం, సంస్థలో పెట్టుబడి పెట్టే వినియోగదారులను కోటీశ్వరులుగా చూడడమే తనకు ఎక్కువ సంతోషాన్ని ఇస్తుందని తెలిపి తనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థ ఉద్యోగులను, మార్కెటింగ్ డైరెక్టర్లను, మిత్రులు మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.






